# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
# The Bombay Andhra Mahasabha & Gymkhana

ఆగష్టు 2009

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల ..

# దర్పణం



## 62nd annivarsary of Indian Independence

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా

# The Bombay Andhra Mahasabha & Gymkhana

10-C, Lakhamsi Napoo Road, Dadar (E), Mumbai - 400014. Tel. 24144377 / 24144388, Fax: 24119832.


## మా మాట





అందరికీ నమస్కారం..!

**ము**ందుగా 28 జూన్ 2009 రోజున మహాసభ ఎన్నికలలో ఎంతో అత్మీయంగా మా అందరినీ గెలిపించినందుకు మీ అందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

మీరు మాపై ఉంచిన నమ్మకానికి ధీటుగా, మేమంతా ఎంతో భాధ్యతావంతంగా ప్రవర్తిస్తూ, ముంబయిలో తెలుగు భాషా గొప్పదనాన్ని, తెలుగు జాతి గౌరవాన్ని తెలుగు కళా సంస్కృతుల్ని 'ఆంధ్ర మహాసభ' ద్వారా పరిపుష్ఠ చేసేందుకు ప్రయత్నిస్తామని హామి యిస్తున్నాం. గత కాలపు స్మృతి వైభవాల్ని స్మరించూకుంటూ భవిష్యత్ కలల్ని సాకారం చేసేందుకు మీరు మా కిచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుస్తామని సవినయంగా విన్నవించుకుంటున్నాం.

ఆంధ్ర మహాసభ వేదిక ఆధారంగా వస్తున్న 'దర్పణం' ముంబయి తెలుగువారి మనోదర్పణం. కొన్ని అనివార్య కారణాలవల్ల గత కొద్ది రోజుల నుండి సంచిక రానందు వల్ల మనసార క్షమాపణ కోరుచున్నాము.

ఇకముందు ప్రతి సంచిక నెల మొదటి వారంములో మీ చేతుల్లో వుండే విధంగా రూపోందించేందుకు ప్రయత్నం చేస్తాము. ఆంధ్ర మహాసభ ప్రాథమిక ప్రాధాన్యతలైన భాష, సాహితీ, కళ, క్రీడ, సంస్కృతుల పట్ల మేము పూర్తి అంకితభావంతో కృషి చేస్తామని హామి ఇస్తున్నాం.

మిమ్మల్ని మేము కోరేదేమిటంటే... మంచి కార్యక్రమాలు సూచించండి, మీ రచనలను, కవితలను, సూచనలను, సలహాలను, మీ అభిప్రాయాల్ని రాసి పంపండి. 'దర్పణం' లో ప్రచురించడమే గాకుండా వాటిని అమలు చేసేందుకు ప్రయత్నిస్తాం.

సాధ్యమైనంత వరకు మీ అభిరుచులకు తగ్గ కార్యక్రమాల్ని రూపొందిచేందుకు ప్రయత్నిస్తామనీ మరొక సారి మీకు మనవి చెసుకుంటు సెలవు తీసుకుంటున్నాము.

ధన్యవాదములు

డా॥ జి. హరికిషన్
(అధ్యక్షుడు)



భోగ సహాదేవ్
(ప్రధాన కార్యదర్శి)

**ఇందులో...**

- స్పందనలు..
- జరిగిన కార్యక్రమాలు
- జరుగబోవు కార్యక్రమాలు
- కవితలు, కథలు
- బాల దర్పణం
- హాస్య వల్లరి
- వింతలు విశేషాలు
- ప్రత్యేక వ్యాసాలు

ఇంకా.. ఎన్నో... ఎన్నెన్నో...

## సభ్యులందరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు


సారథ్యం
డా. జి. హరికిషన్

ప్రధాన సంపాదకులు
భోగ సహాదేవ్

## తేది 30.08.2009 ఆదివారము సా॥ 6 గంటలకు తెలుగు భాష దినోత్సవము'



వ్యవహారిక భాషకు ప్రాచుర్యం తీసుక వచ్చిన గిడుగు రామ్మూర్తి పంతులు గారి జన్మదిన సందర్భంగా తెలుగు భాషాదినోత్సవం జరుపబడును. కావున ముంబయి పరిసర స్థానిక రచయితలు, కవులు సాహిత్యా అభిమానులు, భాషాభిమానులు, విద్యార్థులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవల్సిందిగా మనవి. మాతృభాషపై మాట్లాడ దలచిన భాషాభిమానులు ముందుగా మహాసభ కార్యాలయంలో సంప్రదించ గలరు.

## తేది 30.08.2009 ఆదివారము మ॥ 3 గంటలకు 'వివాహ వేదిక'





మహిళా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడే వివాహ వేదికలో పెండ్లీడు వచ్చిన పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవల్సిందిగా మనవి.


**MOULDING STUDENTS CAREER SINCE 1985**

**To make your base strong for XII**

**JOIN XI SCIENCE**

**10% Fees Discount in XII-Science + MHT - CET**

- *Reasonable Fees*
- *Dedicated Professors from Reputed Colleges*
- *Fully Air Conditioned & Audio Video Class rooms*

SV SINCE : 1985

**S. V. CLASSES**

*(The Scholar's Classes)*

ADVT

**Only At : Shop No.2, Opp. B. D. D. Chawl No. 110, Worli, Mumbai - 18.**

**Phones : 24962847, 9987578062, 9322850596**

## తేది 30.08.2009 ఆదివారము సా॥ 6 గంటలకు తెలుగు భాష దినోత్సవము'



వ్యవహారిక భాషకు ప్రాచుర్యం తీసుక వచ్చిన గిడుగు రామ్మూర్తి పంతులు గారి జన్మదిన సందర్భంగా తెలుగు భాషాదినోత్సవం జరుపబడును. కావున ముంబయి పరిసర స్థానిక రచయితలు, కవులు సాహిత్యా అభిమానులు, భాషాభిమానులు, విద్యార్థులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవల్సిందిగా మనవి. మాతృభాషపై మాట్లాడ దలచిన భాషాభిమానులు ముందుగా మహాసభ కార్యాలయంలో సంప్రదించ గలరు.

## తేది 30.08.2009 ఆదివారము మ॥ 3 గంటలకు 'వివాహ వేదిక'





మహిళా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడే వివాహ వేదికలో పెండ్లీడు వచ్చిన పిల్లలు, వారి తల్లిదండ్రులు పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవల్సిందిగా మనవి.


**MOULDING STUDENTS CAREER SINCE 1985**

**To make your base strong for XII**

**JOIN XI SCIENCE**

**10% Fees Discount in XII-Science + MHT - CET**

- *Reasonable Fees*
- *Dedicated Professors from Reputed Colleges*
- *Fully Air Conditioned & Audio Video Class rooms*

SINCE : 1985

**S.V. CLASSES**

*(The Scholar's Classes)*

ADVT

**Only At : Shop No.2, Opp. B. D. D. Chawl No. 110, Worli, Mumbai - 18.**

**Phones : 24962847, 9987578062, 9322850596**

## TTD e-Darshan Counter Inaugurated by

# Shri K.V. Ramanachari, IAS

Executive Officer, TTD

**On 28th April, 2009**








## e-Darshan Services

**Special Darshan (Sudharshan Token)-Rs. 50/-**

**Archana Ananthara Darshanam (AAD)-Rs. 200/-**
Time : 4.00 AM (Except Friday)

**Nija Pada Darshanam (NPD)-Rs. 200/-**
Time : 4.00 AM (Only Friday)

**Accomodation-Rs. 100/-**

## Counter Timings

**Monday, Wednesday to Friday :**
**09:00 am to 01:00 pm**
**02:00 pm to 04:00 pm**

**Tuesday Holiday**

**Saturday & Sunday : 09:00 am to 01:00 pm**
**02:00 pm to 07:00 pm**

## Advance Booking

**Booking can be made 2 to 60 days in advance, subject to availability.**

## Booking Method

Individual photo & thumb print identification done at the time of booking.
All group members must do identification *(Except children below 12 years).*

# జరిగిన కార్యక్రమాల దర్పణం

## తేది 6/6/2009, శనివారము, మ॥ 3.00 గం॥ల నుండి 'వానాకాలా వినోద భరితం'

ఆంధ్ర మహాసభలో జరిగిన వర్షాకాలము మొదట్లోనే జరిగిన 'వానాకాలం వినోద భరితం' కార్యక్రమంలో మహిళలు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. మహిళలకు వివిధ పోటీలు నిర్వహించారు. హౌజీ పోటీలు, అంతక్షరీలు మొదలగునవి ఎన్నో వినోధ భరితమైన కార్యక్రమాలు జరిపారు. మహిళాశాఖ అధ్యక్షురాలు శ్రీమతి టి. కమల కుమారి, కార్యదర్శి శ్రీమతి వాణిరావు, ఉపాధ్యక్షురాలు శ్రీమతి కె. వరలక్ష్మి, ఉపకార్యదర్శి శ్రీమతి కె. రత్నకుమారితో సహా ఇతర మహిళాశాఖ సభ్యులందరు పాల్గొన్నారు.



కార్యక్రమానికి పాల్గొన్న మహిళాశాఖ సభ్యులు

## తేది 24/7/2009, శుక్రవారము, ఉ॥ 9.30 గం॥ల నుండి 'వరలక్ష్మి వ్రతం'

ఆంధ్ర మహాసభ మహిళాశాఖ ఆధ్వర్యంలో 24.07.2009 శుక్రవారం ఉ॥ 9.30 గంటల నుండి వరలక్ష్మి వ్రతం ఘనంగా నిర్వహించారు. వ్రతానంతరం శ్రీమతి సీతాదేవి గారి భక్తి సంగీత కార్యగ్రమాలు జరిపించారు. ఈ కార్యక్రమంతో పాటు మహిళా శాఖ సర్వసభ్య సమావేషం కూడ జరుపడం వలన మహిళలు ఎక్కువ సంఖ్యలో విచ్చేసారు. వారందరికి భజన ప్రాసాదాలు ఏర్పటు చేసారు. మహిళశాఖ అధ్యక్షురాలు టి. కమల కుమారి, కార్యదర్శి వాణిరావుతో పాటు, మహిళ సంభ్యులందరు కూడ చాల ఉత్సహంగా పాల్గోన్నారు.



వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్న మహిళా శాఖా కార్యవర్గ సభ్యులు

## తేది 24/7/2009, శుక్రవారము, మహిళా శాఖ సర్వసభ్య సమావేశం



నూతన మహిళా శాఖ కార్యవర్గంతో ప్రధాన కార్యదరిశ భోగ సహదేవ్



నూతన అధ్యక్షురాలు శ్రీమతి వాణిరావును సన్మానిస్తున్న శ్రీమతి టి. కమలకుమారి

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
# The Bombay Andhra Mahasabha & Gymkhana

## ELECTION FOR BOT AND MANAGING COMMITTEE FOR 2009-2010

### FINAL RESULTS

#### TRUSTEES

| S.NO. | CANDIDATE NAME | VOTES POLLED |
|---|---|---|
| 1 | DR.V.CHANDRASEKHAR | 292 |
| 2 | SANKU SUDHAKAR | 276 |

#### PRESIDENT

| S.NO. | CANDIDATE NAME | VOTES POLLED |
|---|---|---|
| 1 | DR. G. HARIKISHAN | 328 |
| | | |

#### GENERAL SECRETARY

| S.NO. | CANDIDATE NAME | VOTES POLLED |
|---|---|---|
| 1 | BHOGA SAHADEV GANGADHAR | 311 |
| | | |

#### MANAGING COMMITTEE MEMBERS

| S.NO. | CANDIDATE NAME | VOTES POLLED |
|---|---|---|
| 1 | BEHARA LALITA | 434 |
| 2 | ANUMALLA RAMESH | 405 |
| 3 | VASALA SRIHARI LAXMAN | 374 |
| 4 | BINGI SATYANARAYANA | 352 |
| 5 | GANGADHAR GANGARAM PILLAMARAPU | 333 |
| 6 | ALLAM VENKATA NAGESWARA RAO | 330 |
| 7 | YENAGANDULA RAJENDRA PRASAD | 326 |
| 8 | VEMULA MANOHAR BHOOMAIAH | 322 |
| 9 | RAPELLI PARAMESHWAR | 309 |
| 10 | DR. P.VIJAYA SARADHI | 308 |
| 11 | GUJJULA SHANKAR RAJARAM | 298 |
| 12 | YELIGETI RAJKUMAR RAJARAM | 293 |
| 13 | RAMULU SHEKELLI | 279 |
| 14 | DASHA CHANDRAKANTH | 278 |
| 15 | GUNTUKA PARSHURAM | 278 |
| 16 | DYAVARISHETTY GANGADHAR | 272 |

**M.V.GUPTA**
**Chief Returning Officer**

# PG
## INVESTMENT SHOP

*Professional Insurance & Investment Consultant.*

MEMBER CHAIRMAN CLUB

**Visit our website : www.pginvestus.com**



Gangadhar G. Pillamarapu

Mobile : 9004039150 / 93222 18929

New India
Just pay Rs. 496/- p.a.
Insured Rs. 10,00,000/-
(Accidental Death)

Pay your
LIC Insurance Premium
No "Q" spot receipt
free service ; 10 a.m. to 7 p.m.

Mediclaim policy
No medical Test
Age up to 65 yrs.
Cash less
Maternity coverage
Tax benefit

LIC RD Scheme pay Rs. 5000/- P.M.
for 25 years & Get Rs. 49,60,227/-
added more extra benefits.

## *Can I Help you with All your Financial Needs*

☞ **Life Insurance** : Policy Loans, Any Changes in your policies, Online Payments, Maturity service.

☞ **General Insurance** : Mediclaim, Motor Insurance, Home Insurance, Travel insurance.

☞ **Income Tax** : Tax Calculation, Apply New PAN Card, Tax Returns, Tax saving Schemes.

☞ **Mutual funds** : From any company * Open Ended *Close Ended *ELSS Schemes (Tax ben. U/s 80c).

☞ **New Passport** : Related any Information & Service Provided.

**Just Phone Call away ✸ feel free to contact any time**

LIC | Vehicle Insurance | MediClaim | New Passport | Mutual Funds | Tax Returns

OFFICE : BDD Building No. 94, Shop No. 20, Ground Floor, Near Jamburi Maidan,
Worli, Mumbai - 400 018. • E-mail : pginvestus@yahoo.com
OFF. TEL. : 24913408.

Advt.

## మా తెలుగు తల్లికి

మా తెలుగు తల్లికి మల్లెపూదండ
మా కన్నతల్లికి మంగళారతులు
కడుపులో బంగారు కనుచూపులో కరుణ
చిరునవ్వులో సిరులు దొరలించు మా తల్లి మా॥
గలగలా గోదారి కదలిపోతుంటేను
బిరబిరా కృష్ణమ్మ పరుగులిడు తుంటేను
బంగారు పంటలే పండుతాయి
మురిపాల ముత్యాలు దొరలుతాయి మా॥
అమరావతీ నగర అపురూప శిల్పాలు
త్యాగయ్య గొంతులో తారాడు నాదాలు
తిక్కయ్య కలములో తియ్యందనాలు
నిత్యమై నిఖిలమై నిలిచి యుండేదాక
రుద్రమ్మ భుజశక్తి మల్లమ్మ పతిభక్తి
తిమ్మరుసు ధీయుక్తి కృష్ణరాయుని కీర్తి
మా చెవుల రింగుమని మారుమ్రోగేదాక
నీ ఆటలె ఆడుతాం నీపాటలే పాడుతాం
జై తెలుగుతల్లీ ! జై తెలుగు తల్లీ !



## భారతమాతకు జేజేలు

భారతమాతకు జేజేలు బంగారు భూమికి జేజేలు ॥భా॥
ఆసేతు హిమాచల సస్యశ్యామల జీవధాత్రికి జేజేలు
భారతమాతకు జేజేలు బంగారు భూమికి జేజేలు
చ॥ త్రివేణి సంగమ పవిత్ర భూమి
నాలుగు వేదములు పుట్టిన భూమి
గీతామృతమును పంచిన భూమి
పంచశీల బోధించిన భూమి ॥భా॥
చ॥ శాంతిదూతగా వెలిసిన బాపూ
జాతిరత్నమై వెలిగిన నెహ్రూ
విప్లవ వీరుల వీరమాతలు
ముద్దుబిడ్డలై మురిసిన భూమి ॥భా॥
చ॥ సహజీవనము సమభావనము
సమతావాదము వేదముగ
ప్రజాక్షేమము ప్రగతి మార్గము
లక్ష్యములైన విలక్షణ భూమి
భారతమాతకు జేజేలు బంగారు భూమికి జేజేలు.

## సారే జహాసె అచ్ఛా హిందూస్తా హమారా



సారే జహాసె అచ్చా హిందుస్తా హమారా
హమ్ బుల్ బులేహై ఇస్‌కే, యో గుల్ సితా హమారా !
పరబత్ వో సబ్ సే ఊంఛా హమ్ సాయా ఆస్మా కా
వో సంతరీ హమారా ! వో పాస్ బా హమారా !
గోదీమే ఖేల్ తీహై ఇస్‌కీ హజారో నదియా !
గుల్‌షన్ హై జిస్ కే దమ్ సే రష్ కె జినా హమారా !
మజ్ హబ్ నహీ ది ఖాతా ఆపస్ మె భైద్ రఖ్‌నా
హిందీ హైహమ్, వతన్ హై హిందూస్తా హమారా !



# సభ్యులందరికి వినాయక చవితి శుభాకాంక్షలు

## నవ్వు కుసుమం

దర్పణం

సునీల్ : నలుగురు వ్యక్తులు సముంద్రంలో పడిపోయారు, కాని ఒకడి తలే తడిసింది

రాము : అదెలా ?

సునీల్ : మిగతా ముగ్గురికి గుండు.

టీచర్ : నీ దగ్గర పది పెన్నులున్నాయి, మరొకటి కొనిమ్మని నాన్నను అడిగావు, అప్పుడు మొత్తం ఎన్నవుతాయి ?
విజయ్ : పది
టీచర్ : అయితే నీకు లెక్కలు తెలియవు
విజయ్ : మీకు మా నాన్న గురించి తెలియదు.

టీచర్ : రవి గోతిలో పడినప్పుడు ఎందుకు తీయలేదు రాము ?
రాము : మీరే కదా టీచర్... ఎవరంతట వారే పైకి రావలని చెప్పరు.

కూతురు : నాన్నా కాకి అరిస్తే చుట్టాలస్తారా ?
తండ్రి : అవునమ్మ !
కూతురు : మరి వాళ్ళు వెళ్ళిపోవాలంటే ?
తండ్రి : మీ అమ్మ అరవాలి.

తల్లి : ఏరా మీకెప్పుడు చరిత్రలో తక్కువ మార్కులు వస్తున్నాయి ?
చంటి : చరిత్ర పేపర్‌లో అన్నీ నేను పుట్టక ముందు జరిగిన విషయాల గురించే ప్రశ్నలు వస్తున్నయమ్మా...

టీచర్ : అక్సిజన్ లేకుండా మనిషి బతకలేడు. ఈ వాయువును 1773 లో కనుగొన్నారు.
చంటి : మరి అక్సిజన్ కనుగొనకముందు మనిషి ఎలా బతికేవాడు టీచర్ ?

కండక్టర్ : బాబు ! ఈ నోటుకి రంధ్రం ఉంది మరొకటివ్వు !
బంటి : మీరిచ్చిన టిక్కెట్‌కు కూడ రంధ్రం ఉంది కదా, నేను తీసుకోను.

## బాల దర్పణం

# మన జాతీయ జెండా

మూడు రంగుల జెండా
ముచ్చటైనా జెండా
భారతీయుల జెండా
బహు మంచి జెండా



అందరూ మెచ్చిన జెండా
ఆకాశంలో ఎగిరే జెండా
అంధకారం పోగొట్టిన జెండా
ఆశలు మాలో రేపిన జెండా


గాంధీ గారు మెచ్చిన జెండా
నెహ్రూ గారికి నచ్చిన జెండా
భగత్ సింగు పట్టిన జెండా
బోసు గారు ఎగరేసిన జెండా





తెల్ల దొరలను ఎదిరించిన జెండా
చల్లగ స్వరాజ్యం తెచ్చిన జెండా
అందరి మదిలో నిండిన జెండా
పింగలి వెంకయ్య ఊహల జెండా

శాంతి సహనం చూపిన జెండా
అందరి నొక్కటిగా నడిపిన జెండా
మంచి మమతలు చూపిన జెండా
ఇదియే నండి మన భారత జెండా



# జన్మదిన శుభాకాంక్షలు

ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శిగా స్వామి వివేకానంద
ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్ సంచాలకుడిగా, ఎస్. వి. క్లాసెస్
సంస్థాపకుడిగా, సామాజిక కార్యకర్తగా, అందరికీ అందుబాటులో ఉంటూ,
అండదండగా నిలుస్తూ, ఆధునిక ఉత్తుంగ భావతరంగాలను
పల్లవింపజేస్తున్న ఆత్మీయుడు... అజాతశత్రువు... భోగ సహదేవ్
గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు అందిస్తూ వారి
భావి జీవితం, సుఖసంతోషాలతో
అష్టయిశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో,
గడవాలనీ, విజయపథంలో నడవాలనీ
ఆకాంక్షిస్తున్నాం...

## శ్రేయోభిలాషులు.

డా.జి. హరికిషన్, పి. గంగాధర్,
దాస చంద్రకాంత్, యెలిగేటి
రాజ్‌కుమార్, నడిమెట్ల యెల్లప్ప,
సంగెవేని రవీంద్ర, గట్టు నర్సయ్య,
అనుమల్ల రమేశ్, వై.వి. రాజేంద్ర ప్రసాద్,
తాల్ల నరేష్, వేముల మనోహర్,
ఏక్కల్‌దేవి కైలాష్, గుల్లం స్వామి,
సోమల్ రాజేశ్వర్ రావు,
భోగ సత్యపాల్, పేర్ల విఠల్,
చిలివేరి కృపానందం, గుద్దేటి గణేశ్,
చిలివేరి రమేష్, సోమల్ సూర్యప్రకాష్,
అరుట్ల మనోహర్, భోగ సదానంద్.



28 ఆగష్టు

భోగ సహదేవ్
ఆంధ్ర మహాసభ ప్రధాన కార్యదర్శి


Advt.

# స్వైన్ ఫ్లూ మహమ్మారి

డిల్లీ , హైదరాబాద్, కొచ్చిన్, పుణే తర్వాత ముంబయిలోను స్వైన్ ఫ్లూ మహమ్మారి వ్యాపిస్తుంది. దేశానికి ఆర్థిక రాజధాని విదేశీయుల పర్యటన కేంద్రం.. ముంబయి నగరంలో ఈ వ్యాధి విజృంభిస్తుండటం, రోజురోజుకు ఓ వైపు పాజిటివ్‌లు పెరగడం అందరిని కలవర పరుస్తోంది. ప్రస్తుతం ముంబయిలో స్వైన్ ఫ్లూ చికిత్స నిమిత్తం ఆరు ఆస్పత్రుల్లో వసతులు కల్పించారు.

1) బాబా హస్పిటల్ – బాంద్రా
2) బగవతి హస్పిటల్– బోరివలి
3) జేజే హస్పిటల్ – ముంబయి
4) కస్తూర్బా హస్పిటల్ – ముంబయి
5) రాజావాడి హస్పిటల్ – ఘాట్‌కోపర్
6) సెయింట్ జార్జ్ హస్పిటల్–ముంబయి



N95 Mask

ఈ వ్యాధి భయంతో ముంబయిలోని పలు విద్యాసంస్థల్ని మూసేశారు. H1N1 స్వైన్ ఫ్లూ వైరస్ దీర్ఘకాలం మనుగడకు అనుకూలమని ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆస్పత్రిలో నిపుణులు (Indian Medical Association) తెలిపారు. గత మూడు నెలల్లో ఈ వైరస్ 150 దేశాలకు సోకింది. దీన్నిబట్టి ఈ మహమ్మారి ఎంత వేగంగా వ్యాపిస్తోందో అర్థం చేసుకోవచ్చు. (వర్షకాలం సందర్భంగా గాల్లో తేమ ఎక్కువైతే స్వైన్ ఫ్లూ వ్యాప్తికి అడ్డుకట్ట వేయడం కష్టమని నిపుణులు చెబుతున్నారు.

ముందు జాగ్రత్త చర్యగా అనేకమంది మాస్కులు కొనుగొలు చెస్తుండడంతో నగరంలో వాటి కొరత కూడ ఏర్పడింది. నగరంలో వ్యాధి ఉధృతి నేపథ్యంలో ముక్కు, గొంతు నుంచి నీరు కారుతూ కొద్దిగా జ్వరం, ఒళ్ళునొప్పులు ఉన్న వారెవరైనా పైన పేర్కొన్న ఆస్పత్రులలో వైద్య నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# మనలోని - ది బెస్ట్



ఒక కాంట్రాక్టర్ దగ్గర ఎన్నో ఏళ్ళుగా ఒక వడ్రంగి మేస్త్రీ పనిచేసేవాడు. వృద్ధాప్యం వచ్చేసరికి అతడు రిటారవుదామని నిఅనుకున్నాడు. ఆ విషయం కాంట్రాక్టరుతో చెబితే “ఒక చివరి ఇల్లు నిర్మించి ఆ తర్వాత రిటారవ్వు” అని ఆఖరి కోరిక కోరాడు.

అతడు “సరే” అన్నాడు. కానీ ఏ మాత్రం ఉత్సాహం లేదు. ఏదో చెయ్యాలి కాబట్టి పూర్తి చేసాడు.

అప్పుడా కాంట్రాక్టర్ వడ్రంగి తో “నమ్మకంగా నా దగ్గర ఇంత కాలం పనిచేసి నందుకు నీ కోసమే ఆ ఇల్లు కట్టాను. నా బహుమతిగా తీసుకో” అన్నాడు.

వడ్రంగి షాకయ్యాడు. “ఈ విషయం ముందే తెలిసుంటే నా ఇంటిని మరింత శ్రద్ధతో నిర్మించే వాడిని కాదా” అని మనసులోనే వాపోయాడు.

మనం కూడా మనలోని “ది బెస్ట్”ని సరిగ్గా ఉపయోగించు కోకుండానే మన జీవిత నిర్మాణాన్ని సాగిస్తాం. అది పూర్తవుతున్న దశలో మళ్ళీ ఆ పనిని మొదటి నుంచి చేస్తే బావుణ్ణు అని బాధపడతాం. జీవితం ఒక ప్రాజెక్ట్‌లాంటిది. ప్లాన్ చేసిన దగ్గర్నుంచి, నిర్మాణం పూర్తయ్యే వరకూ ప్రతీ పనిని శ్రద్ధగా చేస్తే జీవితం అనే ఇల్లు చక్కగా తయారవుతుంది.

– యండమూరి వీరేంద్రనాథ్

# ముంబయి తెలుగు ప్రజల చరిత్ర దాని ప్రాధాన్యత

మచ్చ ప్రభాకర్

దిబాంబే ఆంధ్ర మహాసభ 2009 వార్షిక ఎన్నికల్లో గెలుపొందిన నూతన కార్యవర్గానికి, ట్రస్టీ సభ్యులకు, చైర్మెన్‌కు, అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకు ప్రత్యేక అభివందనములు. ప్రజాస్వామ్యంలో పోటీ ఉండడము, గెలుపు-ఓటములు రావడం మామూలే కావున ఓడిన వారూ నిరాశ చెందక, యథావిధిగా తాము తలపెట్టిన సామాజిక సేవా కార్యాన్ని మరింత రెట్టింపు ఉత్సాహంతో కొనసాగిస్తారని ఆశిద్దాం.

ముంబైలోని లక్షలాది తెలుగు ప్రజలకు, వివిధ సంఘాలకు ఆంధ్ర మహాసభ మాతృ సంస్థగా ఖ్యాతి గడించింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొంది పేరు ప్రఖ్యాతలు గడించిన విషయం అందరికి తెలిసినదే. అదే ఒరవడిని కొనసాగిస్తూ నిస్వార్థముతో మరింత మెరుగైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్ళాలన్నదే సభ్యులందరి ఆశ. గత ఏడాది వలె ఈ ఏడూ మహాసభ ముఖ పత్రిక “దర్పణం” ను నడపాలని నిర్ణయించినందుకు నూతన కార్యవర్గానికి అందరికి ఒక సాహితీ పరుసిగ ప్రత్యేక అభినందనములు తెలుపుచున్నాను. ప్రబోదనాత్మక, ఆలోచనాయుత, వైజ్ఞానిక, మనోరంజన సాహితీ సాంస్కృతిక సమావేశాలతో బాటు, IIT, IIMలాంటి ఉన్నత విద్యారంగాల్లో తెలుగు విద్యార్థుల ప్రవేశం కోసం తగిన ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడునని. ఎన్నికల ముందే గెలుపొందిన అధ్యక్షులు, కార్యదర్శులు ప్రకటించడం సంతోషకరం. ఆలస్యమైనా సరే, దానికో రూపకల్పన చేసి అమలు పరచడం ఎంతో ఆవశ్యకం.

ఆధునిక వైజ్ఞానిక శాస్త్ర సాంకేతిక పారిశ్రామిక యుగంలో, సామాజిక, నైతిక విలువలు దిగజారిపోతున్న ప్రస్తుత దుస్థితిలో ఈ తరానికి సరియైన మార్గదర్శకం చేయడం చాలా అవసరం. వందల ఏళ్ళుగా గ్రామీణ వాతావరణం నుంచి వికసించిన ప్రాచీన జానపద సాహితీ, కళా, నాటక రంగాలకు తగిన ప్రోత్సాహం లభించలేక కుంటు పడుతున్నాయి. అందువలన వీటికి చెందిన రంగాలలో నిష్ణాతులైన, ప్రతిభావంత కళాకారులను ఆహ్వానించి వారి ప్రదర్శనలకు వీలైనంత మేరలో సమయం కేటాయించడం ఎంతో అవసరం. రోజు రోజూ క్షీణిస్తూ, జనాధరణకు నోచుకోలేక పోతున్న ఈ కళా రంగాలను కాపాడుకోవడం తెలుగు సాంస్కృతిక సంఘాల బాధ్యత.

తెలుగు ప్రజలు తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, గుజరాత్, బెంగాల్ ఏ రాష్ట్రంలోనికి వలస వెళ్ళినా, తమ మాతృభాషను కాపాడుకుంటూనే ఆ రాష్ట్ర భాషనూ నేర్చుకుంటూ వారితో మమేకమవుతూ, పురోగతి చెందుతున్న విషయం అందరికి తెలిసినదే. అలాగే మహారాష్ట్రలోనూ, తెలుగు ప్రజలు తమ మాతృభాష మరచిపోకుండానే, మరాఠీ భాషను వీలైన మేరలో నేర్చుకుంటూ మరాఠీ సాంస్కృతిక సాంప్రదాయాలతో మేమకమవుతూ ముందుకు వెళ్లాల్సిన చారిత్రక అవసరం ఉంది. ముంబైకి వలస వచ్చిన తొలి తరం ప్రజలలో పార్శీలు, సింధీలు, గుజరాతీలు, తెలుగు వారు అత్యధికులు. వీరిలో తెలుగువారు ఏ ఆస్తిస్తోమత లేకుండా, విద్యార్హతలు లేకుండా బ్రతుకు దెరువు కోసం వచ్చిన కష్టజీవులు. వీరు క్రమంగా తమ వృత్తి పని నైపుణ్యాలు పెంచుకొని బ్రిటీష్ అధికారుల, పాలకుల, పారిశ్రామికుల ఆదరణకు నోచుకున్నారు. దాని వలన ముంబైల్లోని దాదాపు అన్ని చారిత్రాత్మక కట్టడాలు వివిధ ప్రఖ్యాత భవనాలు, హోటళ్ళు, డ్రేనేజు, మిల్లులు నీటి సరఫరా రవాణా నిర్మాణాల పనుల కాంట్రాక్టులు తెలుగు వారికే లభించగలిగాయి. దానితో అత్యధిక స్థాయిలో తెలుగు కాంట్రాక్టుదారులు ప్రముఖ శ్రీమంతులుగా ఎదిగి అత్యున్నత స్థాయికి చేరుకోగలిగారు.

150 ఏళ్ళ క్రితమే వీరు తెలుగు ప్రజల సామాజిక, సాంస్కృతిక, రాజకీయ అభివృద్ధి కోసం పలు సేవా సంఘాలు స్థాపించి విద్యారంగానికి ప్రథమ స్థానం ఇవ్వాలని ముందుకు వచ్చారు. నాగుసయాజీ, మానాజీ రాజాజీ, విఠల్ సాయన్న, లాంటి ఎందరో గొప్ప మహావ్యక్తులతో ప్రారంభమయిన ఈ సామాజిక సేవా కార్యక్రమములు వారి తరాలు కొనసాగించాయి. రెండవ తరం వారితో ఆంధ్ర మహాసభ వ్యవస్థాపకులకు అతి దగ్గరి సంబంధాలుండేవి. కాశీనాథుని నాగేశ్వర్ రావు పంతులు లాంటి వారు వీరితో కలిసి ఎన్నో సాంస్కృతిక, రాజకీయ కార్యక్రమాలు నిర్వహించారు. ఆ కాలంలో అటు సాంఘిక సంస్కరణ ఉద్యమాలు, ఇటు జాతీయ స్వాతంత్ర్య ఉద్యమాలు జోరుగా కొనసాగేవి. అందులో తెలుగు ప్రముఖ నాయకులెందరో పాల్గొన్న దాఖలాలు చరిత్ర పుటల్లో దాగున్నావి.

1850 నుంచి 1950 వరకు ముంబైలో ఎందరో తెలుగు ప్రముఖులు రాజకీయ, సాంఘిక సంస్కరణ ఉద్యమాలలో పాల్గొన్నారు. జస్టిస్ రానడే, మహాత్మ ఫులే, దాదాబాయి నౌరోజీ, ఫిరోజ్‌షా మెహతాలు నుంచి అంబేద్కర్ తిలక్‌ల వరకు తెలుగు ప్రముఖుల ఇళ్ళల్లో తిష్టవేసి ఎన్నో సభలు, సమావేశాలు నిర్వహించిన ఆధారాలున్నవి. అంతేకాదు గాంధీ, నెహ్రూలతోనూ దగ్గరి సంబంధాలున్న వ్యక్తులనేకులున్నారు. అనేక ఉన్నత విద్యాలయాలతో, పరిశోధనా సంస్థలతో, వైద్య కళాశాలలతో బాటు బి.ఎమ్.సి. లో అత్యున్నత స్థాయిలో రాజకీయ ప్రాతినిధ్యం చేసిన ఘణత ఒక్క తెలుగు వారికే దక్కిందని ప్రముఖ చరిత్రకారులు పరిశోధన చేసి ఆదారాలతో తేల్చి చెప్పారు. రావ్ బహదూర్, జస్టిస్ ఆఫ్ పీస్, దివాన్‌జీ లాంటి బిరుదులు సంపాదించిన వారిలో అత్యధికులు తెలుగువారు కావడం గమనార్హం. అంతేకాదు ప్రముఖ దినపత్రికలతో, సాహితీ పరులతో తెలుగు వారికి గల అనుబంధం అతి గాఢమైనది. ముంబయి మేయర్‌గా, ముఖ్యమంత్రిగా, మహారాష్ట్ర అసెంబ్లీ సభాపతిగా, ముంబయి తెలుగు ప్రముఖ నాయకులు చేరుకోగలిగారు. ఇంతటి గొప్ప చరిత్రను నిన్నటి మొన్నటి వరకు ఎవరూ గుర్తించలేదు. గుర్తించిన కొందరు దానిని వెలుగులోకి తేకపోవడం బాధాకరమైన అంశం. దురదృష్టవశాత్తు ఒక తెలుగు చరిత్రకారుడు, పరిశోదకుడు, సాహితీవేత్త చేయాల్సిన గొప్ప కార్యాన్ని కొందరు ప్రముఖ మరాఠీ చరిత్రకారుల దృష్టికి వచ్చి, ముంబై విశ్వవిద్యాలయంతో సంప్రదించి తెలుగువారి చరిత్రపై పరిశోదనకు పూనుకున్నారు. ఇతర భాషల వారి కృషి వలన మన చరిత్రను మనం తెలుకోగలిగే అవకాశం కల్గింది. వారు ఈ అంశాన్ని (ముంబయి నిర్మాణంలో తెలుగు ప్రజల క్రియాశీల పాత్ర) ముంబయి విశ్వవిద్యాలయ చరిత్ర విభాగం కోసం పాఠ్యగ్రంథం రూపాన నిర్వహించాలని తీర్మానించి ప్రోత్సాహించడం తెలుగు వారందరు గర్వించదగ్గ అంశం. అంతేకాదు తెలుగు ప్రజలను "19వ శతాబ్దం శిల్పకారులుగా" బిరుదిచ్చి సత్కరించిన విషయము ఎంతో కొంత మందికే తెలియడం శోచనీయం. తెలుగు వారి చరిత్రపై డా. మనోహర్ కదమ్ వ్రాసిన చారిత్రాత్మక పరిశోదన గ్రంథాన్ని "ముంబయి నిర్మాణంలో తెలుగు ప్రజల క్రియాశీల పాత్ర" పేరుతో నేను ఈ మధ్యనే తెలుగులోకి అనువాదం చేసి విడుదల చేశాను. దానికి లభించిన ప్రతిస్పందన అనూహ్యం. అందుకు సాక్ష్యం ఇప్పుడు ఆ ప్రతులన్నీ దాదాపు అమ్ముడయి పోయాయి. దానిని మరింత మెరుగు పరిచి రెండవ ముద్రణ కోసం ప్రయత్నాలు చేస్తున్నాను. అందుకు ముంబయి ఆంధ్ర మహాసభ లాంటి సంస్థ సహాయ సహకారాన్ని ఆశిస్తున్నాను. అంతేకాదు చరిత్ర పరశోదనా కారులకు, సాహితీ పరులకు, మహాసభ ఇకనైనా వాటి ప్రాధాన్యతను గుర్తించి భవిష్యత్తులో తగు రీతిలో ప్రోత్సాహం అందించాలని కోరుచున్నాను.


మచ్చ ప్రభాకర్
సెల్ : 9323183896

Contact : 9322676343
Resi. : 64169134



# Shree Ganesh Enterprises

***Real Estate Consultant***



Kishan G. Vasala

Dealing in : Sale, Purchase, Rental & Personal Loan

Shop : PMGP Colony Bldg. No.10, Shop No.6,
Mankhurd (W), Mumbai -43.

Resi. : Plot 12/0/5, Baiganwadi, Govandi, Mumbai - 43.

Advt.

# "విశ్వకవి - రవీంద్రనాథ్ ఠాగూర్"



మన నాయకులు

**భా**రతదేశానికి **"జాతీయ గీతాన్ని"** అందించిన కవి, **శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ గారు...** తన "గీతాంజలి" కావ్యానికి సాహిత్యంలో "నోబెల్ బహుమతి" ని అందుకున్న మొట్టమొదటి ఆసియావాసి ! సాంఘిక ప్రయోజనంతో ఉత్తమ సందేశాలను మిళితం చేసి ఎన్నెన్నో శ్రేష్ఠమయిన నాటకాలు, నవలలు వ్రాసి తమలోని "జాతీయతా భావాన్ని" చాటుకున్న ఈ "విశ్వకవి" జీవిత విశేషాలు మనందరికీ స్ఫూర్తిదాయకాలు....

## "బాల్యం, విద్యాభ్యాసం"

పశ్చిమబెంగాల్‌లో 1861 మే 7వ తేదీన దేవేంద్రనాథ్ ఠాగూర్ శారదాదేవిలకు పద్నాలుగవ సంతానంగా "రవీంద్రనాథ్ ఠాగూర్" జన్మించారు. వీరి బాల్యం చాలా చోద్యంగా గడిచింది. ఆముదం దీపం ముందు పుస్తకం పట్టుకొని కూర్చొని ఆవులిస్తూ కునికిపాట్లు పడుతూ చదివేవారు. నిద్ర లేవగానే ఇంటి తోటలోకి పోయి ప్రకృతి సౌందర్యాన్ని చూసి అనందించేవారు. కథలంటే చెవి కోసుకోనేవారు. సామాన్య దుస్తులతో, నిరాడంబరంగా పెరిగారు. బాల్యంలో ఇంట్లోనే నాలుగు గోడల మధ్య ఉండవలసి రావటంతో ఆయనకు బయటి ప్రపంచం అద్భుతంగా తోచేది. ప్రపంచమొక రహస్యమనీ, ఆ రహస్యాన్ని తెలుసుకోవాలనీ సదా కుతూహలపడేవారు.

✦ ✦ ✦

రవీంద్రులు పాఠశాలలో చదవడానికి ఇష్టపడక... ఇంటివద్దనే క్రమశిక్షణతో ప్రతి ఉదయం వ్యాయామం చేసి, లెక్కలు, చరిత్ర, భూగోళ పాఠాలను, సాయంత్రం చిత్రలేఖనం, ఆటలు, ఇంగ్లీషులను ఆభ్యసించేవారు, ఆదివారాలలో సంగీత పాఠాలు, భౌతికశాస్త్రం ప్రయోగాలు, సంస్కృత వ్యాకరణం నేర్చుకుంటూనే బొమ్మలున్న ఆంగ్ల నవలలను స్వయంగా చదివేవారు. కాళిదాసు, షెక్స్పియర్ రచనలు చదివారు. భాషను క్షుణ్ణంగా అభ్యసించి మాతృబాషా పట్ల అభిమానం పెంచుకున్నారు.

✦ ✦ ✦

రవీంద్రులు ఇంగ్లాండులో ఒక పబ్లిక్ స్కూల్‌లో చేరి "ప్రొఫెసర్ మార్లే" ఉపన్యాసాలు విని అంగ్ల సాహిత్యంపై అభిరుచి పెంచుకొన్నారు. సాహితీపరుల ప్రసంగాలు విని వారితో స్నేహంచేసి నాటకాలకు, సంగీత కచేరీలకు వెళ్ళి, ఆంగ్ల సంస్కృతీ సంప్రదాయాలు బాగా ఆకళించుకున్నారు. తన అనుభవాలను "భారతి" అనే పత్రికకు లేఖలుగా వ్రాసేవారు. రవీంద్రుడు ఇంగ్లండ్‌లో ఉండగానే "భగ్న హృదయం" అనే కావ్యాన్ని రచించారు.


## "శాంతి నికేతన్"

రవీంద్రులు కేవలం రచయితగానే ఉండిపోక, బాలల హృదయాలను వికసింపచేయటానికై ప్రాచీన గురుకులాల తరహాలోనే "శాంతినికేతన్" గా ప్రసిద్ధిగాంచిన "విశ్వభారతి విశ్వవిద్యాలయాన్ని" స్థాపించారు. అది అయిదుగురు విద్యార్థులతో మొదలై, క్రమంగా విస్తరించింది. చిన్నపిల్లలు ఉపాధ్యాయుల ఇళ్ళల్లోనే భోజనం చేసేవారు. ప్రాత కాలానే నిద్ర లేవడం, కాలకృత్యాలు తీర్చుకుని, తమ గదులను తామే శుభ్రపరచుకుని స్నానం చేయడం, ప్రార్థన చేయడం, నియమిత వేళల్లో నిద్రపోవటం యోగా, ధ్యానం చేయడం వారి దినచర్య. ఆరోగ్యం కాపాడుకోవటం, పరిశుభ్రత, సత్యాన్నే పలకటం, కాలినడక, పెద్దలను, గురువులను గౌరవించటం "శాంతినికేతన్" లో వారికి నేర్పేవారు. గ్రామాభ్యుదయమే దేశాభ్యుదయమని రవీంద్రులు భావించి "శ్రీ నికేతాన్ని" కూడా నెలకొల్పి, గ్రామ పునర్నిర్మాణానికి ఎంతో కృషి చేసారు.

→

## "సకల కళాకోవిదుడు"

రవీంద్రులు మొదట "వాల్మీకి ప్రతిభ" అనే నాటకాన్ని రచించారు. ఆ తరువాత "అమల్" అనే పిల్లవాణ్ణి గురించి "పోస్టాఫీసు" అనే నాటకం వ్రాశారు. వీరు రచించిన "చిత్రంగద" నాటకం ఆయనకు మంచి పేరు తెచ్చింది. "ప్రకృతి - ప్రతీక" అనే నాటకంలో ప్రపంచాన్ని విడిచిపెట్టిన సన్యాసి కథను వర్ణించారు "కచదేవయాని", "విలర్జన" , "శరదోత్సవ్", "ముక్తధార" , "నటీర్‌పూజ" మొదలైన అనేక శ్రేష్ఠమయిన నాటకాలు రచించారు. "మతాలు వేరైనా పరస్పర స్నేహంతో కలిసిమెలసి ఉండాలి" అనే సాంఘిక ప్రయోజనం, మరి ఉత్తమ సందేశం మిళితమైన "గోరా" నవల రవీంద్రునికెంతో పేరు తెచ్చింది.



రవీంద్రనాథ్ ఠాగూర్ డెబై ఏళ్ళ ప్రాయంలో చిత్రకళా సాధనను ప్రారంభించారు. ఆయన వేసిన దాదాపు రెండు వేల చిత్రాలు లండన్, ప్యారీస్, న్యూయార్కు మొదలగు నగరాలలో ప్రదర్శించబడ్డాయి. రవీంద్రులకు సంగీతమంటే అమితమైన ప్రీతి, ఆయన "బెంగాల్ జానపద" గీతాలనూ, "బాఫుల్" కీర్తనలనూ విని ముగ్ధులయ్యేవారు. స్వయంగా గాయకుడు కావడంతో ఆయన భారతీయ సంగీతంలో " రవీంద్ర సంగీతం" అనే ప్రత్యేక శాఖను ఏర్పారచారు.

## స్వాతంత్ర్య సాధన .. జనగణమణ"

రవీంద్రులు మొదటి నుండి జాతీయతా భావాలున్న గొప్ప నాయకులు. హిందూ మేళాలో దేశభక్తి గీతాలను పాడేవారు. బ్రిటిష్ ప్రభుత్వం బాలగంగాధర తిలక్ ను నిర్బంధించినప్పుడు వీరు తీవ్రంగా విమర్శించారు. "బెంగల్ విభజన" ప్రతిఘటనోద్యమంలో రవీంద్రులు ప్రముఖపాత్ర వహించి జాతీయ నిధి కి విరాళాలు సేకరించారు.

రవీంద్రనాథ్ ఠాగూర్ 1896 లో జరిగిన కలకత్తా కాంగ్రెస్ సదస్సులో మొట్టమొదటగా బంకించంద్ర ఛటర్జీ రచించిన "వందేమాతరం"ను ఆలపించారు.

రాజ్యాంగ సభ కమిటీ అధ్యక్షుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 1950 జనవరి 24 న విశ్వకవి రవీంద్రులు వ్రాసిన "జనగణమణ" ను జాతీయ గీతంగా, "వందేమాతర్" ను జాతియ గేయంగా ప్రకటిస్తూ రెండు సమాన ప్రతిపత్తి కలిగి ఉంటాయని స్పష్టం చేసారు.

ఆయన రచించిన "సంధ్యాగీత్" కావ్యాన్ని కవులందరూ మెచ్చుకునేవారు. "వందేమాతరం" గీతాన్ని రచించిన "బంకించంద్ర ఛటర్జీ" కూడా రవీంద్రుని ఎంతగానో ప్రశంసించాడు. రవీంద్రుడు రచించిన భక్తిగీతాలను తండ్రి విని, వాటి ప్రచురణ కవసరమయిన డబ్బు ఇచ్చేవారు.

## "గీతాంజలి"

రవీంద్రుని రచనలలో "గీతాంజలి" చాలా గొప్పది. తాను బెంగాలీ భాషలో రచించిన భక్తిగీతాలను కొన్నింటిని ఆంగ్లంలోనికి అనువదించి "గీతాంజలి" అని పేరు పెట్టారు. అది అనేక ప్రపంచ భాషలలోనికి అనువదించబడి ప్రపంచ సాహిత్యంలో ఒక గొప్ప రచనగా అందరి ప్రశంసలను అందుకుంది. మానవుని కృంగదీసే "నిరాశా" , "నిస్పృహలను" నిర్మూలించుకుంటూ సకల సృష్టిని ప్రేమభావంతో చూసి శ్రమ యొక్క గొప్పతనాన్ని సూచించే మహత్తర సందేశం 'గీతాంజలి' లోని ముఖ్యాంశం. 1913 వ సంవత్సరంలో సాహిత్యానికి సంబంధించి రవీంద్రును "గీతాంజలి"కి "నోబల్ బహుమతి" లభించి ఆయనకు "విశ్వకవి" అనే బిరుదును సాధించి పెట్టింది ఆసియా ఖండంలోనే మొట్టమొదటిసారి "నోబెల్ బహుమతి" పొందిన వ్యక్తి... శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ "గీతాంజలి" వెలువడిన తరువాత అన్ని దేశాలవారు రవీంద్రుని గ్రంథాలను చదవడం అరంభించారు.

## "గీతాంజలి మచ్చుతునకలు"

కవిగా రవీంద్రులకు ప్రపంచ ప్రఖ్యాతిని తెచ్చిపెట్టిన ఈ కావ్యంలోని ఈ గీతం మహాత్మాగాంధీ కి మిక్కిలి అభిమాన పాత్రమైంది.

"ఈ మంత్రములు జపమాలలు విడిచిపెట్టు
తలుపులన్నింటినీ బంధించి,
ఈ చీకటి గదిలో ఎవరిని పూజిస్తున్నారు ?
కళ్ళు తెరచి చూడు,
నీవు ఆరాధించే దేవుడు
నీ ఎదుట లేడు !
ఎక్కడ రైతు నేలను దున్నుతున్నాడో,
ఎక్కడ శ్రామికుడు రాళ్ళు పగులగొట్టుతున్నాడో,
అక్కడ ఆ పరమాత్ముడున్నాడు,
వారితో ఎండలో, వానలో ధూళి ధూసరితములైన
వస్త్రములలో ఉన్నాడు,
నీవు కూడా నీ పట్టు పీతాంబరములు ఆవల పెట్టి
ఆ నేల మీదికి పదా..."

"ఎక్కడ మనస్సు నిర్భయంగా ఉంటుందో,
ఎక్కడ మానవుడు సగర్వంగా తల ఎత్తుకుని తిరుగుతాడో,
ఎక్కడ విజ్ఞానం స్వేచ్ఛగా మనగలుగుతుందో,
ఎక్కడ ప్రపంచం ముక్కముక్కలై ఇరుకైన గోడల మధ్య ప్రుగ్గిపోవదో,
ఎక్కడ మాటలు అగాధమైన సత్యం నుంచి బహిరిల్లుతాయో,
ఎక్కడ విరామమెరుగని అన్వేషణ, పరిపూర్ణత వైపు చేతులు చాస్తుందో,
ఎక్కడ పరిశుద్ధ జ్ఞానవాహిని మృతాంధ విశ్వాసపుఎడారిలో ఇంకిపోదో,
తలపులో పనిలో నిత్య విశాల పథాలవైపు ఎక్కడ మనస్సు పయనిస్తుందో – ఆ స్వేచ్ఛా స్వర్గంలోకి
తండ్రీ ! నా దేశాన్ని మేల్కొందేట్టు అనుగ్రహించు !"

తన జీవితంపై రవీంద్రుని ప్రభావమెంతో ఉందని పండిట్ జవహర్‌లాల్ నేహ్రూ స్వయంగా చెప్పుకున్నారు.

రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనప్పుడు రవీంద్రులు మానసికంగా కృంగిపోయి అనారోగ్యానికి గురై తీవ్రంగా వ్యాధితో బాధపడుతూ, చికిత్సకై కలకత్తా నగరానికి వెళ్ళారు. కానీ, ప్రయోజనం లేకపోయింది. రచయితగా సంగీతవేత్తగా, చిత్రకారునిగా, విద్యావేత్తగా గొప్ప మానవతావేత్తగా ఠాగూర్ చరిత్రలో నిలిచిపోయారు. మాతృభూమి, మానవసంబంధాల పట్ల అచంచలమైన నమ్మకం ప్రేమాభిమానాలు కలిగి ఉన్న "విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్" 1941 ఆగస్టు 7న ఈ లోకాన్ని వదిలి తన స్వేచ్ఛా స్వర్గంలోకి వెళ్ళిపోయారు.

■ ■ ■



మంచి సమాజం మనిషి శరీరం లాంటిది. అందుకే శరీరమైన, సమాజమైన – అందులో ఏ ఒక్క భాగానికి బాధ కలిగినా నివారణకి అందరు నడుం బిగించాలి.

### సభ్యులకు మనవి

- మీ చిరునామా గానీ, ఫోన్ నెంబర్ గానీ మారితే రాసి పంపండి.
- కవితలు, జోక్స్, వింతలు విశేషాలు, చిన్న కథలు ఇట్లాంటివి రాసి పంపండి.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యారంగాల్లో ఏదేని అవార్డు రివార్డు పొందినట్లయితే మాకు తెలపండి... ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమని హామీ పత్రం జతచేయండి. ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. ఉత్తర ప్రత్యుత్తరాలకు, వాద వివాదాలకు తావు లేదు.
- పెండ్లి రోజులు, పుట్టిన రోజుల వివరాలు తెలుపండి.

माझा महाराष्ट्र तेलुगु मंच (रजि.)

మాఝా మహారాష్ట్ర తెలుగు మంచ్ (రిజి.)

# MAZA MAHARASHTRA TELUGU MANCH (MTM) Regd.

MTM

Reg.No.GBBSD 1286/09 Dt.25/6/2009 Under Societies Act 1860

: SOCIO - ECONOMIC - POLITICAL AWARENESS & eMPOWERMENT :

**MTM – MAZA MAHARASHTRA TELUGU MANCH ( MTM )** is formed to create a platform where in, Telugu Community Resources are pooled to achieve SOCIO-ECONOMIC-POLITICAL AWARENESS & eMPOWERMENT of all Telugu Biddalu residing in the State of Maharashtra.

**WHAT IS MTM :** MTM is a Registered NGO (Non Government Organization), Non Political & Non Profit Organization formed with the following objectives :-

1. To bring about Unity among all the Telugu people of the Maharashtra State , without disturbing the existing Telugu Associations / Sanghs who are functioning with various objectives, MTM would like to consolidate Telugu peoples' strengths in various spheres of the Society by creating MTM branches / Units , bringing them on its platform , Training & Motivation.
2. To create Social, Cultural, Educational and Political awakening which will lead to our empowerment in the respective fields over next few years. To motivate, guide and develop sharp and bright students in their vocations and encourage them to appear for IAS/IPS/IRS and such other prestigious careers so that they can be of service to the Society in better way.
3. To persuade Telugu people to participate in Elections to the office of Govt. / Civic bodies & create awareness among them not to contest against each other, so that chances of a Telugu person winning are brighter. ( Let the better Leader win and serve Society )
4. Started SATYA TV – News / Events channel and MTM MAARPU – Trilingual Monthly News Letter to bring all Telugu People under MTM network and know & each others.
5. We have created Website of MTM , www.mtm.org.in
6. Google group : http://groups.google.co.in/group/maharashtra-telugu-manch where in we have over 850 members till date. Totally there are 5000 members in MTM since its inception in Apr 09. MTM set up branches in Mumbai , Bhiwandi , Solapur , Pune , Nanded , Ahmednagar , Shridi etc.

MTM is a open platform for 60 Lac Telugu Peoples of the State. Its a new leaf in history for various Telugu Entrepreneurs , Professionals, , Leaders, Doctors, Lawyers, Artists , Youths, Students , Women etc. to bring their talents to limelight and give them chance to serve the society in their own way using MTM forum, SATYA TV, MTM MAARPU and other Internet Channels to serve the society.

We are open to your suggestion and feedback , do share your views with MTM Team.

advt.

**GANJI JAGANBABU,B.E., MIM**
**MTM Founder & President.**

**SHAILAJA GUNTUK , B.A**
**MTM Secretary**

**SUBHASH MACHA, B Com**
**MTM Treasurer**

**Head Office: C–4, Country Park , Datta Pada Road, Borivali-E, Mumbai–400066. Fax : 28543902**

# భారతమాతకు బరువౌతున్న భారతీయులు

ఎందరెందరో వీరాధివీరులు, శూరాధిశూరులు, మహాశాస్త్రవేత్తలు, పండిత ప్రకాండులు, నిష్కళంక దేశభక్తులు, స్వాతంత్ర్య సమరయోధులు ఈ భారతభూమిపైన పుట్టి తమశక్తియుక్తులతో, తమ శౌర్యధైర్యాలతో, తమ విజ్ఞాన వికాసంతో, భారతమాతకు సేవచేసి ఆతల్లికి ముద్దుబిడ్డలుగా దేశచరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ్డారు. తమఆస్తులను, అంతస్థులను, ఉద్యోగాలను, వ్యాపారాలను, భోగభాగ్యాలను, జీవనసౌఖ్యాలను తమ రక్తమాంసాలను తమ తల్లి భరతమాత దాస్యశృంఖలాలు తెగతెంచడంకోసం అర్పణంచేసి తల్లికి స్వేచ్ఛను కలిగించి మాతృఋణం తీర్చిన అమరవీరులుగా మరెందరెందరో స్వరాజ్యయోధులు కీర్తిగాంచారు.

ఇంతటి మహామహోన్నత దేశభక్తులు పుట్టిన ఈ గడ్డపైన ఈనాడు ఉగ్రవాదులు, హింసావాదులు, నల్లబజారు వ్యాపారులు, అరాచక రాజకీయవాదులు, తల్లిదండ్రులను హతమార్చే మాతృద్రోహులు, దేశభక్తి ముచ్చుకైన కానరాని దగుల్బాజీలు, జాతీయగీతాన్నికూడా ఆలపించలేని చవటదద్దమ్మలు, దొంగలు, దోపిడిదారులు, కిరాయిహంతకులు, రోజురోజుకు దేశంనిండా పెరిగిపోతూవున్నారు.

ఈ నీచనికృష్ట కిరాతక రాక్షస గణాలనుచూసి దేశమాత దిగులుతో ఆక్రోశింస్తుంది. విదేశీ విషసంస్కృతిని ఇంకాఇంకా దేశంలోని అణువణువులో నింపుకుంటూ భ్రష్టులవుతూవున్న బిడ్డలనుచూసు భారతమ్మ హృదయం భగ్గుమంటుంది.

కులపిచ్చిను, మతంమత్తును పెంచిపోషిస్తూ ప్రజలను విభజించి పరిపాలిస్తూ నానాటికీ ఆర్థిక అసమానత్వాన్ని సామాజిక అసమానత్వాన్ని పెంచి పోషిస్తున్న నయవంచక రాజకీయ పార్టీలను చూసి గుండెలు బాదుకుంటుంది. ఈ దుర్మార్గుల పాపపంకిలమైన పాదస్పర్శను భరించలేక ఈ నీచుల విషశ్వాస స్పర్శను సహించలేక ఈ భారాన్ని ఎలా మోయాలా? అని ఆవేదన చెందుతోంది.

ఈ భారలను మరింతకాలం మోయలేని భూమితల్లి ఉగ్రరూపందాల్చి భూకంపరూపంలోనో, జలప్రళయ రూపంలోనో ప్రచండవిలయాన్ని సృష్టించకముందే దేశభక్తులంతా మేలుకోవాలి. ఎంత క్షమాహృదయంగల మాతృమూర్తికైనా ఒకహద్దు ఉంటుందనే నిజం తెలుసుకొని, గోసంరక్షణద్వారా, గోవ్యవసాయంద్వారా, వృక్షరక్షణద్వారా భూమితల్లిని తిరిగి బలోపేతం చేయడానికి, ఆయుర్వేద జీవన విజ్ఞానంతో భరతఖండాన్ని బంగారుభాండంగా పునరుజ్జీవనం చేయడానికి ప్రతి ఒక్కరు నడుంకట్టాలని చేతులు కలపాలని ముందుకుసాగాలని పిలుపునిస్తున్నాం.

●●●


## దర్పణం లో ప్రకటన రేట్లు

| | | | |
|---|---|---|---|
| బ్యాక్ కవర్ (ఫుల్ పేజి కలర్) | రూ॥ 3,000/- | బ్యాక్ కవర్ (ఇన్ సైడ్ కలర్) | రూ॥ 2,000/- |
| ఇన్‌సైడ్ కవర్ పేజి కలర్ | రూ॥ 2,000/- | బ్లాక్ & వైట్ ఫుల్ పేజి | రూ॥ 1,000/- |
| బ్లాక్ & వైట్ హాఫ్ పేజి | రూ॥ 600/- | బ్లాక్ & వైట్ పావు పేజి | రూ॥ 350/- |

- ప్రకటన సంబంధిత వివరాలు మాకు ప్రతి నెల 20వ తేది లోపు చేరాలి.
- చెక్కులు/డ్రాఫ్టులు 'The Bombay Andhra Mahasabha & Gymkhana' పేరుమీద తీయాలి.
- సభ్యుల ప్రకటనలకు 10% (Discount) రిబేటు ఇవ్వబడును

మూడు నెలలకై, ఆరునెలలకై, సంవత్సరానికై ఒకే సారి ఆర్డర్ ఇచ్చు వారికి ధరలలో రాయితీలు ఇవ్వబడును. వివరాలకు సంప్రదించండి.
ఫోన్ నం. 24144377/88.

# డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్

## సెప్టెంబర్ 5, ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ...



'విద్యయొసగును వినయంబు వినయమునను
బడయు పాత్రత పాత్రత వలన ధనము
ధనము వలనను ధర్మంబు దానివలన
నైహికాముష్మిక సుఖంబులందు నరుడు'

అన్న నీతివాక్యం రాధాకృష్ణన్ జీవిత సాఫల్యానికి అద్దం పడుతుంది. మానవచరిత్రలో రాధాకృష్ణన్ వంటి మహనీయ వ్యక్తులు అరుదు. 'ఏరుల జన్మంబు ఎరుగనగునె' అన్నట్లు ఎందరో మహానుభావులు, మేధావుల జీవనారంభం వారి జీవితాలంత మహోన్నతంగా లేక ఎంతో సామాన్యంగా ఉండటం కద్దు. భారతదేశ రాష్ట్రపతివంటి అత్యున్నత పదవిని స్వీకరించటమే కాక, మేధావిగా, వేదాంతవేత్తగా, ప్రాక్పశ్చిమ తత్త్వశాస్త్ర అధ్యయనశీలిగా, ఆచార్యుడుగా, విద్యావేత్తగా స్నేహశీలిగా అన్నింటినీ మించి ఉత్తమ అధ్యాపకుడుగా దేశ విదేశాల్లో విశేష వ్యక్తిత్వంతో వికసించిన రాధాకృష్ణన్ పండితుని ఆరంభం ఏరుల జన్మంలాంటిదే.

రాధాకృష్ణన్ మహాజ్ఞానం పొందినప్పటికీ వినయ శీలంతో లోకాన్ని ముందుంచి తాను అంతర్ముఖంగా ఉండే వాడు. అట్లాంటి రాధాకృష్ణణ్ణి లోకమే ముందుకు నిలిపి మేధావిగా గుర్తించి ప్రపంచ పౌరునిగా సంభావించింది. దేశం నాయకుడుగా గుర్తించింది. రాధాకృష్ణన్‌కు అనుకూలవతి అయిన భార్య, వర్తనకు నచ్చిన ఉద్యోగం లభించటం అయన తన అదృష్టంగా భావించినప్పటికీ, అది భారత జాతి అదృష్టం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అధ్యయన అధ్యాపన వ్యవస్థకే గర్వకారణం. జీవితకాలంలో భారతీయ సంస్కృతి, వేదాంతం, మానవీయత, నీతి, ధర్మం మొదలైన అంశాలపై సుమారు నలభై పుస్తకాలు రచించారు. అంతేకాక వేల సంఖ్యలో వ్యాసాలు వ్రాశారు. ఉపన్యాసాలు చేశారు. తన బహుముఖ ప్రజ్ఞాపాటవాలతో ప్రపంచాన్ని ముగ్ధుల్ని చేశారు. కాని ఆయన వ్యక్తిగత జీవితాన్ని గురించి ఏమీ చెప్పుకోలేరు.

రాధాకృష్ణన్ శ్రుతి ధర్మ భవ్యవాక్కు, పండితులకు పండితుడు, కృపాలుడు, ఆత్మవిశ్వాసం కలవాడు. ఆ మేధావిని ఆంగ్ల ప్రభుత్వం 'సర్' బిరుదంతోను, భారత ప్రభుత్వం 'భారతరత్న' బిరుదు పురస్కారంతోను గౌరవించి తమ గౌరవ సామర్థ్యాన్ని పెంచుకొన్నాయి. ఆ మహా మనీషి 'తెలుగుతల్లి ముద్దుబిడ్డ' అనటం ఆయన అంతస్తును పరిమితం చేసేదిగా ఉన్నప్పటికీ, తెలుగువారి గౌరవాన్ని దిగంతాలకు విస్తరింపు చేస్తుందనటం అతిశయోక్తికాదు.

సామాన్య కుటుంబంలో జన్మించి, ఉపాధ్యాయుడుగా జీవితం ప్రారంభించిన వ్యక్తి స్వశక్తితో, మేధాసంపత్తితో భారతదేశంలో అత్యున్నత పదవి అధిష్ఠించాడు. ఇది ప్రపంచలోనే అపూర్వమైన విషయం. ఆ ఉపాధ్యాయుని జన్మదినోత్సవాన్ని ఉపాధ్యయ దినోత్సవంగా జరుపుకోవటం ఉపాధ్యాయ వ్యవస్థకే నూత్నతేజం సమకూరుస్తుంది. భారత దేశం ఆత్మబలం పాశ్చాత్య దేశాల్లో చాటిచెప్పిన మహామనీషి రాధాకృష్ణన్. ఆయన అంతర్యంలోని ఔన్నత్యాన్ని అనుభవించాలంటే ఆ మహావ్యక్తితో ఏకాంతంగా గడిపినవారికే సాధ్యం. ఆయన రాజనీతివేత్త అయిన తత్త్వవేత్త.

నిరాడంబరత, అణకువ, స్నేహశీలం, సంభాషణా చాతుర్యం క్రమశిక్షణతో కూడిన నియమిత జీవితం రాధాకృష్ణన్‌ను మహనీయుణ్ణి చేశాయి. పూవుకు తావి అబ్బినట్లు ఆయన మేధస్సుకు, తత్త్వజ్ఞానానికి నైసర్గికమైన ఈ గుణాలు వన్నె చేకూర్చాయి. అయన బోధించిన సమత, మానవత, కరుణ, జాలి, ప్రేమ అనే భావాలకు జాతి పునరంకితం అయితే, అదే జాతి రత్నానికి యావద్భారతజాతి సమర్పించే మేలైన స్మృత్యంజలి అవుతుంది.

అయినా ఆ స్ఫూర్తి ఇచ్చిన కొత్త ఊపుతో ఈ జాతి జ్ఞానవంతం కావాలని ఆసిద్దాం.

●●●

# చెడు చేరడమే వ్యాధి - దాన్ని బహిష్కరించడమే చికిత్స

దేహము అనే దేశంలో ఏప్రాంతంలో చెడ్డమనుషులుచేరితే ఆప్రాంతంలో ఏవిధంగా అనర్థాలు, అక్రమాలు,అల్లకల్లోలాలు చెలరేగుతాయో అదేవిధంగా దేశము అనే దేహంలోకూడ ఏఅవయంలో శరీరానికి సరిపడని చెడుపదార్థం చేరుతుందో ఆఅవయవం రోగగ్రస్తమౌతుంది. తరతరాల ఆరోగ్య ధర్మసూత్రాలను, ప్రాచీనమహర్షులు చెప్పిన ఆరోగ్యశాస్త్రాలను తిరిగి ఆచరించడంద్వార దేశమంతా ఎలా పునరుజ్జీవనం అవుతుందో అపద్ధతిలోనే స్వదేశీయ ఆరోగ్యపద్ధతులను అచరిస్తూ విదేశీవిషాలను బహిష్కరిస్తూవుంటే మానవదేహం కూడా తిరిగి బాగుపడుతుంది.

ఈ నిజాన్ని తెలుసుకున్న మనతాతలు, ముత్తాతలు పెద్దలమాటను ధిక్కరించకుండా యధాతథంగా అనుసరిస్తూ ఏ చెడుపదార్థము తమశరీరంలోకి జొరబడకుండా తమ జీవనవిధానంద్వారా ముందుజాగ్రత్తచర్యలు తీసుకొంటూ నిండు నూరేండ్లువరకు సంపూర్ణఆరోగ్యంతో జీవించగలిగారు. ఈ ఆధునికయుగంలో మనమంతా దేశీయమైన ఆరోగ్యధర్మాలను విడనాడి మనశరీరానికి మనవాతవరణానికి సరిపడని విదేశీవిషమార్గాలను ఆచరించడంవల్లనే శరీరమంతా రోగాలతో నింపుకొని దినానుగండం నూరేండ్లాయుషులుగా భారంగా బ్రతుకుతున్నాం.

ఏవ్యాధి అయినా గాలిద్వారా నీటిద్వారా తినే ఆహారపదార్థాలద్వారా మానసికమలినాలద్వారా శరీరంలోకి ప్రవేశిస్తుంది. విదేశీ విషనాగరికతతో కలుషితమైన ఈనీటినీ, ఈగాలినీ, ఆహారపదార్థాలను, మనసును శుద్ధిచేసుకొనే బాధ్యత, అవకాశం మనమీదనే వుంది. ఎవరికివారు పరిశుభ్రమైన కాచిచల్లార్చిన నీటిని, ప్రాణాయామంద్వారా శుద్ధప్రాణవాయువును, సేంద్రియవ్యవసాయవిధానంద్వారా అమృతాన్ని మించిన ఆహారపదార్థాలను, ధ్యానంద్వారా మంచిమనసును పొందే అవకాశం మనచేతుల్లోపెట్టుకొని ఆప్రయత్నాలను ప్రారంభించకుండా, శరీరంలో రోగం ముదిరిపోయిందని ఏడుస్తూ గుళ్ళూ, గోపురాలచుట్టూ, స్వాములచుట్టూ, ఆసుపత్రులచుట్టూ తిరుగుతూవుంటే ఏ ఒక్కరోగమైనా ఎంతకాలానికైనా ఎన్నికల్లో కోట్లఖర్చుతో అయినా తగ్గించుకోగలమా ?

అనారోగ్య సమస్యలకు మూలకరణమైన మనజీవనవిధానాన్ని ఈదేశవాతావరణానికి అనుగుణంగా ఈజాతి సంస్కృతికి ప్రతిరూపంగ మార్చుకోకపోతే ఏఒక్కరోగాన్ని మనం తగ్గించుకోలేము. పైన చెప్పినవిధంగా మనం చేస్తున్న పొరపాట్లవల్లే మనశరీరంలో వాతము, పిత్తము, కఫము అనే మూలధాతువులు దోషాలుగామారి సమస్త రోగాలను కలిగిస్తున్నాయి. ఆమూడింటిని మనజాగ్రత్తలతో సరిచేసుకుంటే సమస్తరోగాలు సమసిపోతయి.

ఈసృష్టి రహస్యాన్ని ఈప్రకృతి సూత్రాన్ని మాప్రియమైన పాఠకులంతా అర్థంచేసుకొని ఈ పత్రికలో వ్రాస్తున్న అపురూపమైన ఆరోగ్యమార్గాలను అచరిస్తూ ఎవరి రోగనివృత్తికి వారే ప్రయత్నించ గలరని ఆశిస్తూ....

సాహితీ దర్పణం

కవిత

## సంకల్పం

సంకల్పం పెంచుకో
విజయం నీ ముంగిట్లో
అదృష్టాన్ని నమ్మకు
అది అసమర్థుల ఆయుధం

శూన్యంలో, చీకట్లో మెరిసే మిణుగురు
గమనించు నేస్తం..
నిజానికదే కావాలి నీకు ఆదర్శం

మిన్ను విరిగి మెన్నుపైబడ్డా
చిన్న గాయమే అనుకో
ఆకాశాన్ని పిడికిట్లో బంధించే
ఆత్మ స్థయిర్యాన్ని పెంచుకో

సానుభూతి, జాలి, కన్నీళ్లు కలతలు
ఎన్నైనా ఎదురవనీ
చిరునవ్వుతో ఎదిరించు
చివరి విజయం వరించు

ఆగకు...!
గమ్యం ఇంకా ముందుంది.
దారంతా ముళ్ళుంటాయి
బేజారవ్వకు ...!
సంకల్పించు...
స్వర్గం నీ కాళ్లకింద ...!

- శ్రీమతి సౌజన్య
సెల్ నం. : 9224253384



ఏ పరిస్థితుల్లో ఉన్నా నీ కర్తవ్యం
నీకు గుర్తుంటే జరగవలసిన పనులు
అవే జరిగిపోతుంటాయి.
- స్వామి వివేకనంద

# దుర్గుణాలు వదలండి - దీర్ఘాయువు పొందండి

"అపసిధ్య దురితం ధత్తమాయ" అథర్వణవేదం 8-27



ఏ మానవుడైనా ఏ యుగములోనైనా దుష్టగుణాలను వదలకుండా దీర్ఘాయువును ఏవిధానాలవల్లనైనా పొందలేడని వేదం పేర్కొంది. మనసులో మాలిన్యాలను నింపుకొని ఎంతమంది దేవుళ్ళకుమొక్కుకున్నా ఎన్నిపూజలుచేసినా ఎన్నియజ్ఞాలు అచరించినా మానవుడు ప్రకృతి మెప్పును పొందలేడు. ఈనాడు చాలామంది తనలాంటి సాటి మానవులను ప్రేమించకుండా గౌరవించకుండా ఇతరులకన్నా తాము అధికులమనే అహంభావంతో విర్రవీగుతూ తమ ధనబలంతో దేవుళ్ళకు గుడులుకంట్టించి గోపురాలుకట్టించి ఎంతో అడంబరంగా పూజలు చేస్తూ తాము ఇతరులకన్నా గొప్పదైవభక్తులమని తమకుతామే చాటించుకొంటూవుంటారు. ఇలాంటివారు తమదుర్గుణాన్ని విడిచిపెట్టకుండా దైవకృప పొందగలమనుకుంటే ఆది భ్రమేగానీ వాస్తవంకాదు.

శృతిమించిన కామం, క్రోధం, మోహం, మదం, లోభం, మాత్సర్యం ఇవన్నీ మానవుడు ఆయువును సంపూర్ణంగా హరించివేసి అల్పాయుష్కులుగా మార్చి అర్ధాంతరంగా ప్రాణాలను తీసివేస్తాయి. ఎందుకంటే అమానసీయమైన ఈ విషభావాలు ఏక్షణంలో మనసులో పుడతాయో ఆమరుక్షణమే శరీరంనిండా వ్యాధికారకమైన విషాలుపుట్టి మానవవినాశనానికి శ్రీకారంచుడతాయి. అందువల్ల ప్రతిమనిషి ఎక్కువకాలంపాటు జీవించి తమమానవజన్మను సార్థకం చేసుకోవాలనుకుంటే తప్పకుండా తనదుర్గుణాలను జయించడానికి సద్గుణలతో జీవించడానికి ప్రయత్నించాలి.

## --- ఒక చిన్న మనవి

సభ్యులకు విజ్ఞాప్తి,

మహాసభ ఆశయాలకు అనుగుణంగా మన సంస్కృతి, సంప్రదాయా సాహిత్యాలను పరిరక్షించుకోవడానికి మరియు మన రాష్ట్రం నుండి దూరంగా ఉంటున్న మన పిల్లలకు మన గొప్పదనం పట్ల అవగాహన ఏర్పడడానికి మేము ఎన్నో కార్యక్రమాలు చేపట్టు తున్నం. మా పరధిలో, మా కార్యవర్గ సభ్యుల మరియు అనుభవజ్ఞుల సలహాల మేరకు మన రాష్ట్రం నుండి వివిధ బృందాలను రప్పించి కార్యక్రమాలను చేస్తున్నాం.

ఈ విషయంలో మీ దృష్టిలోకి వచ్చిన కార్యక్రమాలను, కళాకారులను, సాహితీ వేత్తలను సూచించండి. యువతరం మహాసభ పట్ల ఆసక్తి పెంచు కొనేలా చేయడానికి ఏలాంటి కార్యక్రమాలు చేయాలో మాకు తెలుపండి. మీ సలహాలు మాకు ఎంతో తోడ్పడుతాయి. అలాగే మహాసభలో జరిగే అన్ని కార్యక్రమాలకు హాజరై మమ్మల్ని ప్రోత్సహించండి. మహాసభ మనందరిది. దీని ఖ్యాతి దశదిశలో చాటుదాం. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పోందుదాం.

అలాగే **దర్పణం** చదివి తప్పక స్పందించండి..! దర్పణాన్ని ముంబై తెలుగు వారి మనోభావాలకు దర్పణంగా తీర్చిదిద్దేందుకు సహకరించండి..!!

**భోగ సహదేవ్**

(ప్రధాన సంపాదకులు, దర్పణం)

**చని పోయిన తర్వాత కూడ ప్రజలు మిమ్మల్ని మరచి పోకుండా ఉండాలంటే చదవదగ్గ పుస్తకాలు రాయండి లేదా రాయదగ్గ పనులను చేయండి.**



"నన్ను శ్రీరామ్ చిట్స్‌కు పరిచయం
చేసినందుకు నా మిత్రునికి
సహస్రాభివందనాలు"


**మేము ఇప్పుడు ఎంతో హాయిగా ఉన్నాము. మరి మీరు?**

మీ విశ్వసనీయమైన ఆర్థిక నేస్తం-నేటికీ, ఏనాటికీ!



# శ్రీరామ్ చిట్స్

శ్రీరామ్ చిట్స్ (మహారాష్ట్ర) లిమిటెడ్,
ఏ-520 బెజ్జోలా కాంప్లెక్స్, సుమన్ నగర్ ఎదురుగా,
సియోన్-ట్రాంబే రోడ్, చెంబూర్ ఈస్ట్, ముంబయి-71.
ఫోన్ : 2522 5470 / 2522 5378



ఏ.వి. నాగేశ్వర్ రావు
(ఉపాధ్యక్షులు సాంస్కృతిక శాఖ
ది బొంబాయి ఆంధ్ర మహాసభ)

ఆంధ్ర మహాసభ ఎన్నికలలో ఎంతో ఆత్మీయంగా నన్ను గెలిపించినందుకు
మీ అందరికి హృదయపూర్వక కృతజ్ఞతలు.

**సభ్యులందరికి
స్వాతంత్ర్య దినోత్సవ, వినాయక చవితి
శుభాకాంక్షలు**


## మీకు తెలుసా ...?

**మహాసభ ప్రాంగణంలో రెగ్యులర్‌గా జరుగుతున్న కార్యక్రమాలు కొన్ని....**




'అంబికా యోగా కుటీర్' వారి అధ్వర్యంలో ప్రతి ఆదివారం –
'యోగా' తరగతులు

**మీ ఆరోగ్యం కోసం**



దాదాపు 8 వేల అమూల్య గ్రంధాల భండాగారం.. ఆంధ్ర మహాసభ గ్రంధాలయం.. ఎన్నో తెలుగు హిందీ, ఇంగ్లీషు పత్రికలు... ప్రతిరోజు మీకు ఆహ్వానం పలుకుతాయి.

**మీ విజ్ఞానం కోసం**




కూచిపూడి కళాకేంద్రం" వారి నిర్వహణలో వారానికి రెండు రోజులు కూచిపూడి నృత్య శిక్షణా తరగతులు...

**మీ సంస్కృతి కోసం**



జింఖానాలో వ్యాయామం కోసం శాస్త్రీయ పరికరాలు ప్రతి ఉదయం మీకై ఎదిరి చూస్తుంటాయి.

**మీ శారీరక దృఢత్వం కోసం**



ఏడుకొండల స్వామివారి దర్శనం, అర్చన అనంతర దర్శనం, నిజపాద దర్శనం మరియు వసతి కల్పించుటకు మహాసభ ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఈ–సేవా కౌంటర్.

**మీ ఆధ్యాత్మిక జీవితం కోసం**

**ఈ అవకాశాల్ని సదవకాశంగా మార్చుకోండి.**

**You can also mail us your suggestions, response, articles, advertisements etc. to**

**bamsdarpanam@yahoo.com**

# నూతన మహిళా శాఖ కార్య నిర్వాహక మండలి



**Susarla Vani Rao**
**President**



**P. Bharata Lakshmi**
**Secretary**



**K. Varalakshmi**
**Vice President**



**M. Meghamala**
**Jt. Secretary**



**G. Prabha Rao**
**Committee Member**



**Jayalakshmi Sharma**
**Committee Member**



**G.Balamani**
**Committee Member**



**P. Vijaya Rao**
**Committee Member**



**T. Aparajita**
**Committee Member**



**T. Karunashri**
**Committee Member**



**G. Shobha**
**Committee Member**



**E. Vijaya Lakshmi**
**Committee Member**



**Pillamarapu Padma**
**Co-opted member**



**Sangeveni Vijaya**
**Co-opted member**



**Somal Lata**
**Special Invitee**



**A. S. Sujatha**
**Special Invitee**

*With Best Complements from:*

**For Delicious Catering for Wedding, Birthday/Marriage Party or Corporate events,**





# MAYUR CATERERS
*and Decorators*

| | | |
|---|---|---|
| Avinash Patil | : | 9322224550;9821147636 |
| Mayur Avinash Patil | : | 9324923020;9987131299 |
| Asmita Avinash Patil | : | 9322905617; |
| Fax | : | 24331927 |

**Office time: 9 a.m. to 9 p.m.**

Tavde Chawl, Room No. 5, Bhavani Shanker Road, Chitle Path, Near Vartak Hall, Behind Portuguese Church, Dadar, Mumbai – 400 028.

Advt.